మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఉత్తమ క్రీడాకారుల కోసం..

# క్రీడాప్రాంగణాల ఏర్పాటు..!

- దేశంలో ఎక్కడా లేని విధంగా బర్డ్స్ ఎన్‌క్లోజర్
- అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన మంత్రి
- పర్యాటకులను ఆకట్టుకునేలా కెసిఆర్ అర్బన్ ఎకోపార్కు
- సీఎం పర్యటన సందర్భంగా మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 1 ప్రభాతవార్త :** గ్రామస్థాయి నుండే ఉత్తమ క్రీడాకారులను తయారు చేసేందుకు రాష్ట్రంలో క్రీడాప్రాంగణాలు నెలకొల్పడం జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్‌లోని మెయిన్ స్టేడియంలో వాలీబాల్‌అకాడమి సెలక్షన్స్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో 7800ల క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని అన్నారు. గ్రామస్థాయి నుండి మంచి క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రాంగణాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. 33 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులను అభినందిస్తూ క్రీడాకారులకు 0.25 శాతం రిజర్వేషన్ కల్పించి అన్ని రంగాలలో ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు తెలిపారు. వాలీబాల్ అకాడమి ఏర్పాటు చేయడం వల్ల వాలీబాల్‌లో తగు శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా అన్ని వసతులు అకాడమిలో ఉంటాయని మంత్రి తెలిపారు. క్రీడలు ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని గతంలో కరోనా వల్ల ఎక్సర్‌సైజ్ చేయనివారు క్రీడలలో పాల్గొనని వారు ఎక్కువగా బాధపడ్డారని శరీర ధృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామానికి వాలీబాల్ నెట్ అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సెలక్షన్‌లలో 146 మంది బాలురు 46 మంది బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ధనలక్ష్మి, వాలీబాల్ కోచ్ సునీల్‌కుమార్, డిఎస్‌డిఓ శ్రీనివాస్, డిఎస్‌డిఓ కోచ్ సరూర్‌నగర్ వెంకటేశ్వర్, వాలీబాల్ అబ్జర్వర్ స్వరాజ్, కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్, రవూఫ్, పర్వేజ్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**దేశంలో ఎక్కడా లేని విధంగా బర్డ్స్ ఎన్‌క్లోజర్**

దేశంలో ఎక్కడా లేని విధంగా కెసిఆర్ అర్బన్ ఎకోపార్కులో బర్డ్స్ ఎన్‌క్లోజర్ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పక్షుల కిలకిల రావాలు వినేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు తరలివచ్చేలా బర్డ్స్ ఎన్‌క్లోజర్‌ను తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. ఈనెల 4వ తేదీన సీఎం కెసిఆర్ బర్డ్స్ ఎన్‌క్లోజర్ నిర్మాణానికి భూమిపూజ చేయనున్న నేపథ్యంలో మంత్రి కెసిఆర్ అర్బన్ ఎకోపార్కును అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. 800ల రకాల పక్షులను ఒకేచోట ఏర్పాటు చేయడంతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందన్నారు. బర్డ్స్ ఎన్‌క్లోజర్ లోపలికి వెళ్లిన దగ్గరి నుంచి పక్షులను తిలకించేందుకు అవకాశం ఉంటుందని, అక్కడే ఏర్పాటు చేసిన వాటర్ ఫాల్స్ ముందు నిలబడి సెల్ఫీలు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. దేశంలోనే అతిపెద్దదైన కెసిఆర్ అర్బన్ ఎకో పార్కును తెలంగాణకు ఒక ఐకాన్‌లా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆర్‌అండ్‌బి (జాతీయ రహదారులు) ఈఎన్‌సి గణపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ వెంకటేశ్వర్లు, అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, సిసిఎఫ్ క్షితిజ, వాస్తుశిల్పి సుద్దాల సుధాకర్ తేజ,డిఎఫ్ఓ సత్యనారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి



శిల్పారామం నిర్మాణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



## అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం..

**బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిట్టెం**

**అమరచింత,డిసెంబర్ 01 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత తమ ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా ముందునఉ వెళ్తున్నట్లు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అమరచింత శివారులోని ఇండియన్ పెట్రోల్‌బంక్ దగ్గర మస్తీపూర్ క్రాస్ రోడ్డు నుండి ఎక్స్‌రోడ్డు వరకు ప్రారంభమైన

2లో




## ఎయిడ్స్ నివారణకై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి..

- గుర్తింపు పొందిన రక్త నిధి
- కేంద్రాల నుండే రక్తాన్ని తీసుకోవాలి..
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష.
- వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలందించిన పలువురు డాక్టర్లకు ప్రశంసాపత్రాల పంపిణీ

2లో



దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న

## పథకాల వైపు ఆకర్షితులు అవుతున్నారు..

- తెలంగాణ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్
- సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారు..

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

2లో

## ఢిల్లీకి రాజైనా అలంపూర్ బిడ్డనే..!

**నడిగడ్డ నీళ్లు తాగిన,తుంగభద్రలో ఈత కొట్టినా**

**బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా 17 వేల కి.మీ. పాదయాత్ర**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 1 ప్రభాతవార్త :** ఢిల్లీకి రాజైనా తాను అలంపూర్ బిడ్డనేనని, నడిగడ్డ నీళ్లుతాగి, తుంగభద్ర నదిలో ఈత కొట్టానని బహుజనుల రాజ్యాధికారం కోసమే తన ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టినట్లు బీఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం అలంపూర్ పట్టణంలో బహుజనుల రాజ్యాధికార సభ కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మార్చి 6న సర్దార్ పాపన్నగౌడ్ పుట్టిన శిలాషాపూర్ నుండి పాదయాత్రను ప్రారంభించి 1300లగ్రామాల్లో పర్యటించి 17 వేల కి.మీ. పాదయాత్ర చేశానని లక్షల మంది ప్రజలను కలిసి వారి జీవితాలను ప్రత్యక్షంగా చూశారనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దొరల పాలనకు చరమగీతం పాడి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కట్టబెట్టడం కోసమే తాను ఈ దీక్షకు పూనుకున్నానని బలహీ న వర్గాల ప్రజలు బహుజన సమాజ్ పార్టీకి అండగా నిలబడి రాజ్యాధి కారం కోసం బీఎస్పీని బలపర్చాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం లో బీఎస్పీనాయకులు కేశవరావు, మహేష్, రాములమ్మ, రవిచందర్, దుగ్గన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



బహుజన రాజ్యాధికార సభలో ప్రసంగిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర..

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**శ్రీరంగాపూర్,డిసెంబర్ 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో బుధవారం మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టిన అనంతరం గురువారం ఉదయం గ్రామంలో ఆయన మార్నింగ్‌వాక్ చేస్తూ గ్రామంలోని పలు సమస్యలను తెలుసుకున్న మంత్రి నిరంజన్ రెడ్డి పరిష్కారినికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధిలో వెనుకబడిన గ్రామాల్లో పల్లెనిద్రతో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు గుర్తించడానికే తన వెంట అధికారులు పర్యటించడం వలన పరిస్థితులు మెరుగుపడుతాయని ఆయన అన్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేందుకు పల్లె నిద్ర కార్యక్రమం దోహదపడుతుందనీ తెలిపారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సురక్షించుకోవాలని మంత్రి కోరారు. దేశంలోనే తెలంగాణ పల్లెలు నేడు టాప్-20లో 19అవార్డులు మనకే వచ్చాయని వివరించారు. మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కరెంటు సమస్య ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 24గంటల విద్యుత్ ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని మంత్రిని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశంలో ఎక్కడా అమలు చేయలేని బీజేపీ నేతలు మన ప్రాంతానికి వచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలపై ఆరా తీశారు మంత్రి. రైతు బంధు అందుతుందా? పెన్షన్ వస్తుందా.?కళ్యాణలక్ష్మీ వచ్చిందా..? అని మంత్రి అడిగితెలుసుకున్నారు. మంత్రి తమ గడపకు వచ్చి ఆప్యాయంగా పలకరించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం-2018 ద్వారా గ్రామాల అభివృద్ధికి పూర్తి బాద్యత పంచాయితీలకు అప్పగించిన ప్రబుత్వం ఇందులో ప్రజల భాగస్వామ్యం ఉండాలనే ఆలోచన ఆచరణలోకి వచ్చింది. మొదటి విడతలో గ్రామాలు, పట్టణాల ప్రజలు పోటీ పడి తొలగించారు. రోడ్డు, మురుగు కాలువలను గ్రామస్తులు శ్రమదానాల ద్వారా శుభ్రపరుకున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పల్లెప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, సెగ్రిగేషన్ షెడ్డు, డంప్ యార్డులు వంటి అనేక మౌలిక సదుపాయాలను ప్రతి గ్రామం నెలకొల్పుకున్నది. ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ సమకూర్చడంతో ఇటు పారిశుద్ద్యనికి అటు మొక్కలను సంరక్షించుకోవడానికి అవకాశం ఏర్పడింది అని అన్నారు. పల్లెప్రగతికి ముందు తరువాత గ్రామాలను పోల్చి చూసుకుంటే ఎంతో మార్పు కనిపిస్తోందన్నారు. పల్లె ప్రగతి స్ఫూర్తితో గ్రామీణ ప్రజల్లో సామాజిక మార్పుకనిపిస్తోందని అన్నారు. ఇది వరకటిలా గ్రామాలు, పట్టణాల్లో చెత్త, చెదారాన్ని వీధులు, మురుగు కాలువల్లో పడేయడం వంటి చర్యలకు పాల్పడడం - మిగతా3లో..



నాగసానిపల్లిలో మార్నింగ్‌వాక్ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## విద్యార్థులు లక్ష్య సాధనకై కృషి చేయాలి...

**-జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల్ విజ్ఞాన ప్రదర్శన ముగింపు ఉత్సవాలకు ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:** విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని గట్టి పట్టుదలతో కృషి చేస్తే లక్ష్య సాధనకు తనవంతు సహకారం అందిస్తానని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట గువ్వల బాలరాజు విద్యార్థులకు భరోసా కల్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లా లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నవంబర్ 29 నుంచి 3 రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల్ విజ్ఞాన ప్రదర్శన ముగింపు ఉత్సవానికి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ చిన్న వయస్సు పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రదర్శనలలో పాల్గొన్నారని ప్రశంసించారు. ఆవిష్కరణలు అనేవి ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చేవిగా ఉంఆలని, అప్పుడే ప్రజలకు ఉపయోగపడటమే కాకుండా ఆవిష్కరణలకు గుర్తింపు - మిగతా2లో..



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట గువ్వల బాలరాజు

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, ఇతర ముఖ్యమైన అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబ్‌నగర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాన్ని ప్రారంభించే నిమిత్తం జిల్లాకు వస్తున్నందున అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాలను, అదేవిధంగా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకంగా బహిరంగ సభకు హాజరయ్యే వారికోసం తాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అంతకు ముందు మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులతో కలసి కెసిఆర్ ఎకో అర్బన్ పార్కు, శిల్పారామం, సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, బహిరంగ సభ నిర్వహించే ఎంవిఎస్ కళాశాల మైదానం తదితర ప్రాంతాలలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా అధికారులు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.



పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి

## జిల్లా నూతన ఎస్పీ కార్యాలయ భవనాల సముదాయాన్ని పరిశీలించిన అడిషనల్ డిసి సంజయ్‌కుమార్ జైన్

**నారాయణపేట,డిసెంబరు 1 ప్రభాతవార్త :** నారాయణపేట నూతన ఎస్పీ కార్యాలయ సముదాయాన్ని నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్, ధన్వాడ పోలీస్ స్టేషన్ల నూతన భవనాల కొరకు స్థలాలు త్వరలో సీఎం కెసిఆర్ శంకుస్థాపన చేయనున్నందున నూతన భవనాల స్థలాల పరిశీలనకు పోలీస్ హౌసింగ్ బోర్డు ఎండి అడిషనల్ డిజి సంజయ్‌కుమార్ జైన్ ఐపిఎస్, పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కొల్లేటి దామోదర్, నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిలు గురువారం ఉదయం స్థలాలను పరిశీలించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి శివారులోని సర్వే నంబర్ 48లో 15 ఎకరాల స్థలాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయ భవనాల సముదాయానికి పరిశీలించారు. నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గురువారం ఉదయం స్థలాలను పరిశీలించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి శివారులోని సర్వే నంబర్ 48లో 15 ఎకరాల స్థలాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయ భవనాల సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం జాజాపూర్ శివారులోని సర్వేనంబర్ 197లోని మూడు -మిగతా2లో..



ఎస్పీ కార్యాలయ భవన సముదాయాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ డిజి, ఎమ్మెల్యే

## పోలీస్ అమరవీరుడు కిష్టయ్య ముదిరాజ్‌కు ఘన నివాళి...

**వెల్దండ,డిసెంబర్01,ప్రభాతవార్త:**తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోలీస్ ఉద్యోగం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరుడైన పోలీస్ కిష్టయ్యకు గురువారం వెల్దండ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీస్ అమరవీరుడు కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి వెల్దండ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం ఎందరో అమరులై మన తెలంగాణ అకాంక్షను నేరవేర్చిన మహానీయులని, వారందరిని తెలంగాణ ప్రజానీకం ఎప్పుడు గుండెల్లో పెట్టుకోవాలని వారి యొక్క ఆత్మ బలిదానాలను కొనియాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు క్యాసరపు వెంకటయ్య, శేఖర్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, నూకం వెంకటయ్య, ఉప సర్పంచ్‌లు నర్సింహ్మా, రమేష్ ముదిరాజ్‌లు, అన్నెపు వెంకటేష్, భయ్య మల్లయ్య, నూకం శ్రీనివాసులు, మల్లేష్ ముదిరాజ్, ఎర్ర శ్రీను ముదిరాజ్, జంగయ్య, పిల్లి దేవేందర్, శేఖర్, కొండలు తదితరులు ఉన్నారు.



కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి జాతరకు రండి

### రేవంత్‌రెడ్డికి ప్రశాంత్‌రెడ్డి ఆహ్వానం

**దేవరకద్ర,డిసెంబరు 01 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని దేవరకద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి గురువారం ఆహ్వానించారు. ఈ నెల 5 నుండి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్నాయి, దీనిని పురస్కరించుకొని రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులతో కలసి హైద్రాబాద్‌లోని రేవంత్‌రెడ్డికి వెళ్ళి కొండ ప్రశాంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్‌రెడ్డి,అంజిల్‌రెడ్డి,నెల్లికొండి సర్పంచ్ వెంకటేశ్,యంపీటీసీ సుగుణలతో పాటు నాయకులు హనుమేశ్,గోవర్ధన్,కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,వాకిటి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డికి జాతర కరపత్రాపన్ని అందజేస్తున్న ప్రశాంత్‌రెడ్డి

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

**వెల్దండ,డిసెంబర్ 01, ప్రభాతవార్త:**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వీఎంఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెల్దండ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు విప్లవ, ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి మాట్లాడుతూ మానవ సమాజం నుంచి ఎయిడ్స్ మహమ్మారిని ప్రారదోలేందుకు ఏకైక మార్గం ప్రజల్లో అవగాహన కల్పించడమేనని ఐరాస ప్రకటించిందని, దీని కోసం డిసెంబర్ 01న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. హెచ్ఐవీ అనేది ఒక రకమైన వైరస్ అని, క్రమేణా ఎయిడ్స్‌గా రూపాంతరం చెందిందదని, ఎయిడ్స్ సోకిన వ్యక్తి రోగ నిరోధక శక్తి కణాలు తగ్గిపోతాయని, ఎయిడ్స్ భారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కంటి వైద్యులు వెంకటస్వామి, సూపర్‌వైజర్ మనోజ్‌కుమార్, మురళి, కవిత, మధుసూదన్‌రెడ్డి, జానకి, పద్మ, శివప్రసాద్‌తో పాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.



ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఈ నెల 10న ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక

**వెల్దండ,డిసెంబర్01,ప్రభాతవార్త:**ముదిరాజ్ మండల కమిటీని ఈ నెల 10వ తేదీన మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో ఎన్నుకోనున్నట్లు ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మండల కమిటీకి ఉమ్మడి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని మండల కమిటీ ఎన్నికకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు క్యాసరపు వెంకటయ్య, శేఖర్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, నూకం వెంకటయ్య, ఉప సర్పంచ్‌లు నర్సింహ్మా, రమేష్ ముదిరాజ్‌లు, అన్నెపు వెంకటేష్, భయ్య మల్లయ్య, నూకం శ్రీనివాసులు, మల్లేష్ ముదిరాజ్, ఎర్ర శ్రీను ముదిరాజ్, పిల్లి దేవేందర్, శేఖర్, కొండలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...

**వెల్దండ, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**ఎందరో ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో మద్యం వ్యాపారానికి తాకట్టు పెట్టిన కల్వకుంట్ల కుటుంబానికి చెరమగీతం పాడాల్సిన అవసరం ఉందని బీజేవైఎం మండల అధ్యక్షులు కంఠం రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జూలూరి బాలస్వామి, ప్రధాన కార్యదర్శి రేవల్లి మల్లేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, రాజేందర్‌రెడ్డి, కొండల్, రాము, శివ, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

## సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర..

మొదటి పేజీ తరువాయి భాగం...

లేదని తెలిపారు. ఇలాంటి అనేక మార్పులు తెచ్చిన పల్లె పట్టణ ప్రగతి కార్యక్రమాలను కొనసాగించే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయి త్రిపృధ్వీరాజ్, ఎంఆర్ఓ అబ్రహాంలింకన్, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ఎంపీఓ రాజు, స్థానిక సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ సుజాత, సింగిల్‌విండో చైర్మెన్ జగన్నాతం నాయుడు, తెరాస మండల అధ్యక్షులు ఆర్.వెంకటస్వామి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గౌడ్ నాయక్, తెరాస సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, పృధ్వీరాజ్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, తెరాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి

## అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం..

మొదటిపేజీ తరువాయి భాగం...

బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బీటీ రోడ్డు పనుల నాణ్యతంగా చేపట్టాలని పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట కమిటీ చైర్మెన్ ఎస్.ఎ.రాజు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ విజయభాస్కర్ రెడ్డి, ఆత్మకూరు అమరచింత, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, రమేష్ ముదిరాజ్, టౌన్ అధ్యక్షులు నరసింహ గౌడ్, పాటు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.



బీటీ రోడ్డు పనుల పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# ఎయిడ్స్ నివారణకై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి..

**వనపర్తి టౌన్,డిసెంబర్ 01 ప్రభాతవార్త:** హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వైద్య అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశించారు. గురువారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ కలుషిత సూదులు, సిరంజీల ద్వారా వ్యాప్తి చెందుతుందని, అనురక్షిత లైంగిక సంబంధాల ద్వారా కలుషిత రక్తాన్ని ఒకరి నుండి మరొకరికి ఇవ్వడం ద్వారా, పాలు వచ్చే తల్లుల నుండి పుట్టిన బిడ్డకు సోకుతుందని ఆమె వివరించారు. డిస్పోజల్ సిరంజీలను, నిడిల్ లను ఉపయోగించాలని, గుర్తింపు పొందిన బ్లడ్ బ్యాంక్ నుండి రక్తాన్ని పొందాలని, కండోమ్ లు ఉపయోగించాలని, తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె తెలిపారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ భయంకరమైన వ్యాధి అని, ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఐడీఓసీ సెంటర్లో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలు అందించిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందించడం జరిగిందని ఆమె తెలిపారు. డీఎంహెచ్ఓ డా.రవిశంకర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారి డా.సాయినాథ్ రెడ్డి, డా.వంశీకృష్ణ, డా.శయనాజ్, స్టాఫ్ నర్సు, టెక్నీషియన్, ఎన్‌సీసీ, కౌన్సిలర్స్‌కు అవార్డుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.రవిశంకర్, ప్రోగ్రామింగ్ అధికారి డా.సాయినాథ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.దీప్తి, మెడికల్ ఆఫీసర్ చైతన్య గౌడ్, మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్, నరసింహ రావు, సిబ్బంది, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీని జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని, ఎయిడ్స్ నివారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్,వైస్ చైర్మెన్ వాకిటి శ్రీదర్, డీఎంహెచ్ఓ డా.రవిశంకర్, ప్రోగ్రామింగ్ అధికారి డా.సాయినాథ్ రెడ్డి, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, మధు, బాలస్వామి, సూపర్‌వైజర్లు నరసింహారావు, చంద్రయ్య, బాలమని, హెచ్ఐవీ కోఆర్డినేటర్ సురేందర్, ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ సేవలకుగాను ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్యులు



అవగాహన సదస్సుకు హాజరైన వైద్య బృందం

### దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న

# పథకాల వైపు ఆకర్షితులు అవుతున్నారు..

**కొత్తకోట,డిసెంబర్ 01 ప్రభాతవార:** భారతదేశంలోని రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాల వైపు ఆకర్షితులు అయ్యారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లాలోని కొత్తకోట మదనాపురం మండలాల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం రైతు భీమా, కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కనీవినీ ఎరుగని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతిపక్ష పార్టీలు లేనిపోని ఆరోపణలు తప్పవారు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన కర్ణాటకలో తెలంగాణ సమీప గ్రామాలు 50 మంది సర్పంచులు, రాష్ట్ర సంక్షేమ పథకాలు తెలుసుకొని ఆకర్షితులై మా గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని తీర్మానాలు చేసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నందుకే తెలంగాణలోని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పెన్షన్లు, రైతు భీమా, రైతు బంధు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని ఆయన అన్నారు. పనిలేని పార్టీల నాయకులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. కొత్తకోట మండలానికి చెందిన 70కళ్యాణలక్ష్మీ చెక్కులు లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా 11మంది రైతుల కుటుంబ సభ్యులకు రైతు భీమా చెక్కులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీవైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ సుకేషిణి విశ్వేశ్వర్, ఎంపీపీ గుంత మౌనిక, సింగిల్‌విండో అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి, ఖాజామైనుద్దీన్, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

# విద్యార్థులు లక్ష్య సాధనకై కృషి చేయాలి...

మొదటి పేజీ తరువాయి భాగం...



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

వస్తుందన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హైదరాబాద్‌లోని టి-హబ్‌కు తీసుకెళ్తానని ప్రకటించడమే కాకుండా విజేతలకు రూ.2వేల చొప్పున పారితోషికం, మెమోంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు తమ ఆలోచనలకు మరింత పదును పెట్టాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి సులవైన యాంత్రిక పరికరాలు ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను సాంకేతిక పరిజ్ఞానంతో సులువుగా పరిష్కరించే విధంగా నూతన ఆవిష్కరణలు ఆవిష్కరిస్తే తగిన గుర్తింపు పొందుతారని తెలియజేశారు. నవంబర్ 29 నుంచి 3 రోజుల పాటు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశామని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. ఇందులో 230 పాఠశాలలు పాల్గొని 7 అంశాలపై 486 ప్రదర్శనలు ఇచ్చారని, నాగర్‌కర్నూల్ జిల్లాతో పాటు వనపర్తి జిల్లా నుంచి 37 ప్రదర్శనలు ఇచ్చారని,వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించడానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వేల సంఖ్యలో విద్యార్థులు హజరై స్ఫూర్తిని పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, అచ్చంపేట మున్సిపల్ చైర్మెన్ నరసింహగౌడ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నోడల్ అధికారి కుర్మయ్య, ఏసీ రాజశేఖర్‌రావు తదితరులు ఉన్నారు.

### మిషన్ భగీరథ అధికారులతో

# సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్:కోయ శ్రీహర్ష

**మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు ప్రతిఇంటికి, అంగన్‌వాడీలకు అందించాలి**

**నారాయణపేట,డిసెంబరు 1 ప్రభాతవార్త :** మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి, అంగన్‌వాడి సెంటర్‌కు, ప్రభుత్వ పాఠశాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథలో ఇంకా అక్కడక్కడ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తిచేసి ప్రతిఇంటికి, ప్రతి అంగన్‌వాడి కేంద్రానికి, సంక్షేమ హాస్టళ్లకు, ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం అవసరమైన మేరకు క్లోరినేషన్ చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు. ఎక్కడైనా లీకేజీల ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించాలని సూచించారు. అదేవిధంగా వైకుంఠధామంలో బోరు మోటార్‌లు ఎలా పని చేస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలోని కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ గేట్‌వాల్ ఏర్పాటుచేసి ప్రతి ఇంటికి నీరందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికార

### నూతన తరగతుల నిర్మాణాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల..



పూర్వ విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే ఆల

**కొత్తకోట,డిసెంబర్ 01 ప్రభాతవార్త:** కొత్తకోట ప్రభుత్వ హైస్కూల్‌లో 1973-74 10వ తరగతి ,దివిన పూర్వ విద్యార్థులు రూ.14లక్షల తో ప్రభుత్వ పాఠశాలలో రెండు తరగతి గదులను నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడు సంపాదించిన సంపాదనలో సమాజానికి ఉపయోగపడే విధంగా ఖర్చు పెట్టాలని ఆయన అన్నారు. బాల్యం నుంచి చదివిన పాఠశాలలో తమ వంతు ఆర్థిక సహాయంగా పాఠశాల తరగతి గదుల నిర్మాణం చేయాలనే ఆలోచన చాలా గొప్పదని ఆయన అన్నారు. మండల, పట్టణ నాయకులు కూడా ఇలగా గొప్పగా ఆలోచన చేయాలని ఆయన సూచించారు. రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ బుచ్చన్న నాయుడు, రావు గోపాల్‌రెడ్డి, తదితరులు పూర్వ విద్యార్థులు ఉన్నారు. వారిని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

# బాధితుడికి ఆర్థిక సాయం..

**వెల్దండ, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**గిరిజన కుటుంబానికి చెందిన కొర్ర లక్ష్మణ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై తన రెండు కాళ్లను కోల్పోయి ఇంట్లోనే ఉండి కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తోడైన తరుణంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అండగా నిలిచారు. వెల్దండ మండలం కుందారం తాండకు చెందిన కొర్ర లక్ష్మణ్ తన రెండు కాళ్లను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఫౌండేషన్ చైర్మన్ సమకూర్చిన రూ.25వేలను ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అందించారు. బాధితుడి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్,బద్ధ్య,దాస్య,అంక్యా, చందర్, జైపాల్, రవి, అబ్రు, వెంకటేష్, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండలు నాయక్ తదితరులు ఉన్నారు.



కొర్ర లక్ష్మణ్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## దేవరకద్ర మార్కెట్ ధరలు

**దేవరకద్ర,డిసెంబరు 01 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 340 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికితీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2401 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1629 ధర పలికింది. అలాగే 86 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1911 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1650 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మహారాష్ట్రలో జరిగిన శిక్షణ తరగతులకు హాజరైన ప్రదీప్‌కుమార్‌గౌడ్

**దేవరకద్ర,డిసెంబరు 01 ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని వార్ధాలో గురువారం జరిగిన కాంగ్రేస్ శిక్షణ తరగతులకు దేవరకద్రకు చెందిన టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా అక్కడ వార్ధా జిల్లాలోని మహాత్మాగాంధీ గారి సేవాగ్రామ్ ఆశ్రమంలో సిడబ్లూసి సభ్యుడు,ఏఐసిసి శిక్షణ విభాగం చైర్మెన్ సచిన్‌రావు ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులకు ప్రదీప్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. ఈ శిక్షణలో మహబూబ్‌నగర్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్ కూడ హాజరయ్యారు.





## కౌకుంట్లలో ఘనంగా అంతర్జాతీయ ఏయిడ్స్ దినోత్సవం



**దేవరకద్ర,డిసెంబరు01 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం అంతర్జాతీ య ఏయిడ్స్ దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా గ్రామానికి చెం దిన గుడ్‌షిపెడ్ ప్రవే టు పాఠశాల ఆధ్వర్యం లో ర్యాలి నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో వైధ్యుడి రఘువరన్,పాఠశాల ప్రిన్స్‌పాల్ రాజు,నాయకులు తుమ్మలశేఖర్‌రెడ్డి,శివకుమార్‌లతో పాటు ఆశవర్కర్లు,విధ్యార్థులు,యువకులు,గ్రామాపెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా నూతన ఎస్పీ కార్యాలయ భవనాల సముదాయాన్ని పరిశీలన

## అడిషనల్ డిసి సంజయ్‌కుమార్ జైన్

మొదటి పేజీ తరువాయి భాగం...

ఎకరాల స్థలాన్ని నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ కొరకు పరిశీలించారు. ధన్వాడ గ్రామ కంఠంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపక్కన గల ఒక ఎకరా స్థలాన్ని ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవనం కొరకు హౌసింగ్ బోర్డు పోలీసు అధికారులతో పాటు, తహసిల్దార్, సర్వేర్‌లతో కలిసి రూట్‌మ్యాప్స్‌తో స్థలాలను పరిశీలించారు. సీఎం శంకుస్థాపనల అనంతరం త్వరగా భవనాల నిర్మాణాన్ని చేపట్టాలని హౌసింగ్ బోర్డు అధికారులకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె. సత్యనారాయణ, ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాస్, హౌసింగ్ బోర్డు అధికారులు సీఈ విజయ్‌కుమార్, డీఈ బాలాజీదాస్, ఏఈ సాయికిరణ్, సిఐలు శ్రీకాంత్‌రెడ్డి, సీతయ్య, ఆర్ఐ కృష్ణయ్య, తహసిల్దార్ దానయ్య, సర్వేర్ మల్లేష్, ఎస్సైలు సురేష్, జగదీష్, రాములు, రమేష్, అశోక్, వసంత, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ రిజిస్టర్ల నిర్వహణపై అవగాహన..



**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 01 ప్రభాతవార్త:** మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉపాధిహామీ రిజిస్టర్ల నిర్వహణపై అంబుడ్స్‌మెన్ అధికారి సత్యనారాయణ రెడ్డి ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్‌లకు పంచాయితీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏగు రిజిస్టర్ల నిర్వహణ వర్క్ ఫైల్స్ వర్క్ బోర్డులు ఏర్పాటు చేయాలని జాబ్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని అన్నారు . ప్రతి గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉపాధిహామీ ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు ఉపాధి హామీ కూలీలకు నిర్ణయించిన కొలతల ప్రకారం పనులుచేయాలని సూచించారు. రిజిస్టర్ల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రిజిస్టర్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ రాజు, ఏపీఓ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి పల్లెకు బిటిరోడ్డు రవాణా సౌకర్యం

**▶▶అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ▶▶రూ.2 కోట్ల 35 లక్షలతో బిటి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే**



షాబాద్‌లో బిటిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**ఇటిక్యాల,డిసెంబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 8 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామానికి బిటిరోడ్లు వేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తుందని అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం చిరునామాగా నిలిచిందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం అన్నారు. గురువారం మండల పరిధిలోని షాబాద్ గ్రామం నుండి చాగాపురం గ్రామం వరకు రూ. 1 కోటి 5 లక్షలతో నిర్మించే బిటిరోడ్డు నిర్మాణానికి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం భూమి పూజ చేశారు. అదేవిధంగా శనగపల్లి గ్రామం నుండి జక్కిరెడ్డిపల్లె గ్రామం వరకు రూ. 1 కోటి 30 లక్షలతో చేపట్టే బిటి రోడ్డు నిర్మాణనికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మొత్తం రూ. 2 కోట్ల 35 లక్షతో బిటి రోడ్ల నిర్మాణాలకు స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో కలిసి బిటిరోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడుతూ అభివృద్ధికి చిరునామాగా మారిందని ప్రతి పల్లెకు బిటిరోడ్లు వేసి ప్రజలకు మెరగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వంకృషి చేస్తుందన్నారు.అదేవిధంగా రైతుబంధు,రైతుభీమా,కళ్యాణలక్ష్మి,షాదీముబారక్, వైకుంఠ ధామాలు, పల్లెప్రకృతి వనాలు అన్ని వర్గాల వారికి వివిధ రకాల పింఛన్లు అందిస్తుందని అలాగే రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు సరఫరా చేసి రైతు కల్లల్లో ఆనందం నింపుతున్నారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీతోనే ప్రతిపల్లె అబి. వృద్ధి జరుగుతుందని అన్నివర్గాల ప్రజలకుఅండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అలం పూర్ మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ షాబాద్ రవికుమార్, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, మహిళా సర్పంచ్‌లు రాజమ్మ, పావని, పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు,టిఆర్ఎస్ నాయకులు పరమేష్‌గౌడ్,వెంకటేష్‌గౌడ్,సోలన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**◆ లేనిపక్షంలో జనసేన సైనికుల ఆగ్రహానికి మంత్రి నిరంజన్‌రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు : వనపర్తి జిల్లా జనసేన నాయకులు ముకుంద నాయుడు**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 1 ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పై బుధవారం కిసాన్ మేళలో మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ వనపర్తి జిల్లా నాయకులు ముకుంద నాయుడు తెలిపారు. మంత్రి నిరంజన్‌రెడ్డి అసలు పవన్‌కళ్యాణ్ పై తప్పుగా మాట్లాడడం తగదని ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. మంత్రా ఏదో విషయం చెప్పుకోవడానికి, పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలు చేసి ఏపీ మంత్రుల్లా ప్రచారం పొందటానికి ఇలాంటి వాఖ్యలు చేసారేమో అనిపిస్తుందని, పవన్ కళ్యాణ్ చెప్పింది తెలంగాణ బడుగు బలహీనవర్గాల పేద వర్గాల పల్లెలకు సంబందించి, అన్ని పూటల వారికి అన్నం ఉండేది కాదని అంతేకాని దొరల కుటుంబాల గురించి అగ్ర వర్గాల భూస్వాముల గురించి కాదు అప్పుడు పరిస్థితుల్లో ఎన్టీఆర్ ఇచ్చిన 2రూ. రేషన్ బియ్యం పథకం గుర్తు చేస్తూ ప్రస్తావించారు. కానీ తెలంగాణలో వరి సాగు రామారావు నేర్పించారని ఎక్కడా చెప్పలేదు అని అన్నారు. మంత్రి అర్థం లేని వాదనతో వక్రీకరిస్తు ఇతరులను మూర్ఖులు అనడం వారి మూర్ఖత్వం అని అన్నారు. ఒకసారి పల్లెల్లో ఇప్పుడున్న పేద వర్గ వృద్దులను అడగండి అప్పట్లో వరి అన్నం తిన్నారా లేక సద్దలు, జొన్న సంకటి, రాగి అంబలి తిన్నారని అని ఆనాటి పరిస్థితిని పవన్ కళ్యాణ్ చెప్పినదానికి సరైన సమాధానం లభిస్తుందని అన్నారు. మంత్రి మొదట వైఎస్ షర్మిల మీ ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై స్పందిస్తూ సమాధానాలతో మండిపడాలి అంతేకానీ ఏపీలో వైఎస్ ఆర్టీసీ పార్టీని విమర్శిస్తూ దాని సందర్భంలో ఎన్టీఆర్ ప్రస్తావనపై చేసిన వ్యాఖ్యలను ఇలా వక్రీకరిస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడడం సరైంది కాదని ఇక మూర్ఖులు ఎవరు అనేది ప్రజలే నిర్ణయించుకుంటారు అని ఎద్దేవ చేశారు. ఇకనైనా మీరు రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని, ఏకకాలంలో మాఫీ చేయండని తద్వారా రైతాంగం కొంత కష్టానికి దూరమవుతారని



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు ముకుంద నాయుడు

తెలిపారు. ఎలక్షన్స్ మరో ఏడాదిలో వస్తున్నాయని ఇంతవరకు మీరు ఇచ్చిన హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా నాయకులు ముకుంద నాయుడు, నాయకులు బాలకృష్ణ, సురేష్ యాదవ్, ఉత్తేజ్, శేఖర్ సాగర్, పవన్ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాల్వాయిలో చింతలముని నల్లారెడ్డి బ్రహ్మోత్సవాలు




చింతలముని నల్లారెడ్డి స్వామి ఆలయం

**మల్దకల్, డిసెంబరు1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పాల్వాయి గ్రామంలో ఈనెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు చింతలముని నల్లారెడ్డి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని గ్రామ సర్పంచ్ శివరామిరెడ్డి, ఎంపిటిసి జీవన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గం.లకు బిందెసేవ, శనివారం ఉదయం పంచామృతం, రాత్రి 10 గం.లకు రథోత్సవం, పూజలు అనంతరం పంచామృతాభిషేకం, ఆదివారం పారువేట, భజనలు, సంకీర్తనలు తదితర కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. గ్రామంలోని తాగునీటి సౌకర్యం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. చట్టుపక్కల గ్రామాల భక్తులు, ప్రజలు ఇక్కడికి వచ్చి దాసంగాలు, నైవేద్యాలు స్వామివారికి సమర్పిస్తారు. ప్రతిసంవత్సరం డిసెంబంలోజరిగే బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని వారు తెలిపారు.

## విధుల్లో నిర్లక్ష్యం


**◆తూతూ మంత్రంగా ఉన్నతాధికారుల పరిశీలన**



డ్రెస్‌కోడ్ లేకుండానే విధులకు హాజరైన అంగన్‌వాడీ టీచర్

**గండీడ్,డిసెంబరు 1 ప్రభాతవార్త:** అంగన్‌వాడి కార్యాలయంలో అంగన్‌వాడి టీచర్ సమయ పాలన పాటించకుండా విధులకు ఆలస్యంగా వస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గండీడ్ మండలంలోని పగిడ్యాల్ గ్రామంలో అంగన్‌వాడి సెంటర్ నంబర్ 2లో పరిశీలన చేయడంతో అక్కడ ఉన్న అంగన్ వాడి టీచర్ విధులకు సెలవు పెట్టి సెలవులో ఉన్న కూడా అంగన్‌వాడి కేంద్రంలో రికార్డులు రాయడం విడ్డూరంగా ఉంది.అంగన్‌వాడి కేంద్రంలోని డ్రెస్ కోడ్‌తో రావాల్సి ఉంది. డ్రెస్ కోడ్ లేకుండా ఎందుకు వచ్చారని అడిగితే ఈ రోజు సెలవులో ఉన్నానని చెప్పడం విడ్డూరంగా ఉంది. డ్రెస్ కోడ్ లేకుండా అంగన్‌వాడి కేంద్రా లకు వస్తే చర్యలు, మెమోలు జారీ చేస్తామని సిడిపిఓ రాజేశ్వరి అన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన చైర్‌పర్సన్ వి.మంగమ్మ నాగభూషణంగౌడ్

**అమరచింత,డిసెంబర్ 1 ప్రభాత వార్త:** అమరచింత పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న శేఖర్ కుమార్తె శ్రీలక్ష్మి నీట్‌లో ఎంబీబీఎస్ సీటు వనపర్తి జిల్లా మెడికల్ కళాశాలలో సాధించిన సందర్భంగా గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో శ్రీలక్ష్మి నివాసగృహంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మనాగభూషనంగౌడ్, విద్యార్థిని పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానం చేసిన వారలో తాటికొండ రమేష్, హర్షవెంకటేష్, హర్షశ్రీను,ఎర్ర సత్యనారాయణ, జాల్గి నరసింహులు ఉన్నారు.

## రాములు భౌతికఖాయానికి నివాళి అర్పించిన మంత్రి

**వనపర్తి రూరల్,డిసెంబర్ 1 ప్రభాతవార్త:** వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ఎల్లయ్య కుమారుడు రాములు రోడ్డు ప్రమాదంలో మరణించాడురాములు భౌతికఖాయానికిరాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నివాళులు అర్పించారు. మంత్రి మాట్లాడుతూ వారి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి,చిట్యాలరాము,బాలయ్య,గ్రామ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలి



సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి కాంట్రాక్ట్ పద్ధతిని పనిచేస్తున్న 36 మంది సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘుకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి నుంచి జనరల్ ఆసుపత్రిగా రూపాంతరం చెందిన అందులో పనిచేసే సిబ్బందికి మాత్రం వేతనాలు చెల్లించకపోవడం కాంట్రాక్టర్ యొక్క నిర్లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ నాయకులు రాధ బాలకృష్ణమ్మ, మన్నెమ్మ, రంజాన్ బి, జ్యోతి రేణుక,కృష్ణవేణి, శేఖర్,గిరి, బాలకృష్ణ, నారాయణ, వెంకటేష్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

## రైతులు ఈకెవైసి ఆధార్ అనుసంధానం తప్పనిసరి

**● మండల వ్యవసాయ అధికారి నాగార్జునరెడ్డి**



ఈకెవైసి ఆధార్ అనుసంధానపై రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి

**లింగాల,డిసెంబరు1 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్‌సమ్మన్ నిధిలో ఈకెవైసి (ఈకెవైసి) ఆధార్‌కార్డు అనుసంధానం తప్పనిసరిగా చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని సురాపూర్ గ్రామంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధిలో ఈకెవైసి ఆధార్‌కార్డు అనుసంధానంపై రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడు తూ మండలంలోని మొత్తం రైతులు 7103 మంది ఉండగా ఇప్పటివరకు 4653 మంది రైతులుమాత్రమే ఆధార్‌కార్డు అనుసంధానం చేసుకున్నారని తెలిపారు.ఇంకా 2450 మంది రైతులు ఆధార్‌కార్డు అనుసంధానం చేయిం చుకోవాల్సి ఉందన్నారు.పెండింగ్‌లో ఉన్న రైతులు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని, ఈకెవైసి అనుసంధానం చేయించుకున్న రైతులకు మాత్రమే 13వ విడత రైతుల ఖాతాలో జనవరిలో డబ్బులు జమ చేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈకెవైసి చేయించుకోవడానికి ఈనెల 15వ తేదీ వరకు గడువు పొడిగించిందని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ బాత్క శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారి చీన్యనాయక్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**గండీడ్,డిసెంబరు1 ప్రభాతవార్త:** గండీడ్ మండల పరిధిలోని కొమ్మిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమతోటి విద్యార్థులందరికి పాఠాలు బోధించారు. కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రమశిక్షణతో ఎదుగుతూ తల్లిదండ్రులు, అలాగే ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి ఉండాలని నేటి బాలలే రేపటి పౌరులు అన్న చాచానెహ్రూ బాటలో విద్యార్థులు నడవాలని అన్నారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా జి.గణేష్, డీఈఓ, కె.రామ్‌చరణ్ ఎంఈఓ, పీఈటీలుగా, ఉపాధ్యాయులుగా, అటెండర్లుగా విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులుతమ అనుభవాలను సాటి ఉపాధ్యాయులతో పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయాలి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 1 ప్రభాతవార్త:** మంత్రి సింగిరెడ్డి నిరంజన్ ఆదేశాల మేరకు వనపర్తి నియోజకవర్గం రేవల్లి మండల కేంద్రంలో యువత ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చయాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రేవల్లి మండలం యూత్ అద్యక్షులు బంకలి రవి, అల్తాఫ్, తిరుపతి, బంకల స్వామి, బంకలగిరి,బంకలదస్తయ్య,నరసింహ,రవి,కురుమయ్య, శివ పాల్గొన్నారు.



## గ్రంథాలయ డైరెక్టర్‌కు ఘన సన్మానం



నూతన డైరెక్టర్‌ను సన్మానించిన సర్పంచ్ రవి

**ఇటిక్యాల,డిసెంబరు1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగాపురం గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు గుమ్మగోవర్ధన్ ఇటీవల జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్‌ను ఎర్రవల్లి సర్పచ్ రవి ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మండలంలో పలు గ్రామాలలో గ్రంథాలయలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని వారి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో అంజి, రవికృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ కృష్ణయ్య వర్ధంతి



**నారాయణపేట,డిసెంబరు1 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్నిగ్రామంలో మలిదశ తెలంగాణ పోరాటంలో తొలి అమరవీరుడు పోలీస్ కృష్ణయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరసింహ మాట్లాడారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా అమరుడైన పోలీస్ కృష్ణయ్య ఆశయాలను కొనసాగించడం మనందరి కర్తవ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గాసం చిన్నరంగప్ప ముదిరాజ్, మత్స్య శాఖ సొసైటీ జనరల్ సెక్రెటరీ కె. చిన్న తాయప్ప, వాకిటి గుగ్గుల వెంకటప్ప, పట్నం బాలప్ప, గాసం శ్రీను, గోపాలి వెంకటప్ప, ఉపసర్పంచ్ కృష్ణయ్యగౌడ్, టిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, గాసం హన్మంతు, గడ్డమీద బాబు, హైదరాబాద్ నర్సింహులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుంది



గుడిసెల పోరాటంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి

**అమరచింత,డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చి 25ఏండ్లు గడుస్తున్న స్థలాలు చూపడం లేదని ప్రభుత్వం పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వనపర్తి జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో దుంపాయికుంటలో 85వ రోజు జరుగుతున్న గుడిసెల ఉద్యమాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతే జానేడుస్థలం పేదలు 85 రోజులుగా ఉద్మమాలు చేస్తూన్న అధికారులు స్పందికపోవడం బాధకారమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన వారిక హద్దులు చూపి ఇల్లు కట్టుకోవడానికి డబుల్‌బెడ్ రూమ్ ఇండులనమంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్థలాలు పంపిణీ చేస్తామ ని ఆయనప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్, ఎస్.అజయ్, బుచ్చన్న, అనంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**మక్తల్,డిసెంబరు 1 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణానికి చెందిన రషీద్ పరమత సహనానికి నిదర్శనంగా నిలిచి తనగొప్ప మనసును చాటుకున్నాడు. గురువారం మక్తల్ అయ్యప్పస్వామి ఆలయంలో దాదాపు 100 మందికి పైగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చెందిన స్వాములు రషీద్‌ను శాలువా కప్పి సత్కరించారు.గతంలోనూ అనేకసార్లు హిందూపండగల సమయంలో అన్నప్రసాదాలు, ఇతర సేవా కార్యక్రమాలతో రషీద్ తనగొప్ప మనసును చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ కుల మతలకతీతంగా సేవాభావంతో కలిసిమెలిసి ఉండాలని ఇదే భారతదేశం గొప్పతనానికి నిదర్శనమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో గురుస్వాములు అశోక్‌గౌడ్, అనిల్‌అయ్యా, శివరాం, శ్రీధర్‌గౌడ్, పవన్‌గౌడ్,రంజిత్‌రెడ్డి,వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్‌గౌడ్, శివశంకర్ ఇతర స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల,డిసెంబరు1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గల తెలుగు బీసన్న గత వారం రోజులక్రితం అనారోగ్యంగా మృతి చెందగా సమాచారం తెలుసుకున్న ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ గురువారం బాధిత కుటుంబాన్నివారి ఇంటికి వెళ్లిపరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు మానవపాడు ఎంపిపి కోట్ల అశోక్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కోటీశ్వర్‌రెడ్డి,గోపిరెడ్డి, యువజన కాంగ్రెస్ అలంపూర్ అధ్యక్షులు ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి, ఇటిక్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండపేట నరసింహులు, శేఖర్, సంప్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్లపల్లి ఆలయంలో జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

**ఉప్పునుంతల,డిసెంబరు1 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్లపల్లి లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేష్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాకోర్టు ప్రధాన న్యాయమూర్తి రావడంతో జిల్లా అదనపు జూనియర్ న్యాయమూర్తి మౌనిక, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తలు దేవాలయంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మామిళ్లపల్లి లక్ష్మి నర్సింహస్వామి దర్శనానికి న్యాయమూర్తులు రావడంతో దేవాలయ కమిటి ఛైర్మన్ రామస్వామిగౌడ్, జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, ఎంపిటిసి రామలక్ష్మమ్మ, ఉపసర్పంచ్ మోహన్‌గౌడ్‌లు వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప్పరిపల్లి సర్పంచ్ వారితో పాటు అనంత ఇంద్రసేనారెడ్డి, బాల్‌రావు, అచ్చంపేట సీఐ అనుదీప్, గ్రామస్తులు సైదులు,ఎర్రయ్య, ఎత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉర్సు ఉత్సవాలు



**మక్తల్,డిసెంబరు 1 ప్రభాతవార్త:** 548వ ఉర్సు హజ్రత్ సయ్యద్‌షా అహ్మద్ ఖతాల్ హుస్సేని అష్రఫీ కొల్లంపల్లి దర్గాలో మూడు రోజుల ఉర్సు ఉత్సవాలు ముగిశాయి.కొల్లంపల్లి దర్గాపీఠాధిపతి సయ్యద్ షాహ జలాల్ హుస్సేని అష్రఫీ, 548వ ఉర్సు షరీఫ్ హజ్రత్ ముఖ్దుం ఖ్వాజా సయ్యద్‌షా అహ్మద్ ఖతాల్ హుస్సేనీ అష్రఫీ జలాలీ నారాయణపేట జిల్లా కొల్లంపల్లి దర్గాలో ఖవ్వాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫాతిహా జియారత్, దర్గాలో ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఉర్సు షరీఫ్‌కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన పీఠాధిపతులు, భక్తులు భారీగా తరలివచ్చారు.కార్యక్రమంలో దర్గాపీఠాధిపతులు సయ్యద్ అహ్మద్ హుస్సేనీ సజ్జదా, అబ్దుల్ సలీం అడ్వకేట్, మహ్మద్ షఫి చంద్, అమిరుద్దిన్ అడ్వకేట్, తాజొద్దిన్ జిల్లా కోఆప్షన్ సయ్యద్ దస్తగీర్, హుసేని బ్రాదర్ సజ్జదా, సయ్యద్ అరిఫ్ ఖాద్రి, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ ఫజల్ మొహిన్ పాశఅస్లాం అష్రఫీ, మహ్మద్ జాఫర్ తాజ్, మహ్మద్ తాకిచంద్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ ర్యాలీ

**పెబ్బేరు,డిసెంబర్ 1 ప్రభాతవార్త:** పెబ్బేరు, శ్రీరంగాపురం మండల పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ విద్యార్థులచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆసుపత్రి నుండి సుభాష్ చౌరస్తా వరకు ఎయిడ్స్ స్లోగన్స్‌తో స్థానిక వైద్యాధికారులు డా.రాముడు, డా.హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ ఎన్ సత్యమ్మ, సూపర్‌వైజర్ వెంకటసుబ్బమ్మ, స్వరూపరాణి, సూర్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన ఎరుకలి రాములు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌లు వేర్వురుగా పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ చైర్మన్ రూ.3 వేలు, బృంగి ఆనంద్‌కుమార్ వ్యక్తిగత సహాయంగా రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సైదులుగౌడ్, టీఆర్ఎస్ నాయకులు మధు, చిన్న, శ్రీను, నేరటి శేఖర్, శివ, యాదగిరి, అచ్చయ్య, పోచయ్య తదితరులు ఉన్నారు.

## ఇంఛార్జ్ జెడ్పీ చైర్మన్‌కు ఘన సన్మానం



ఇంఛార్జ్ జెడ్పీ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా ఇన్‌చార్జి జెడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఠాకూర్ బాలాజీసింగ్‌ను తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ మిర్యాల పావని తన బృందంతో మర్యాద పూర్వకంగా కలిశారు. జెడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన ఠాకూర్ బాలాజీసింగ్‌ను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఉద్యమకారుడికి అరుదైన గౌరవం దక్కిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ దారమోని గణేష్, సభ్యులు వసంత, రాజునాయక్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## బోడుప్పల్ సెగ్రిగేషన్ సెంటర్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**కల్వకుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ సెంటర్‌ను గురువారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డితో మాట్లాడతూ సెగ్రిగేషన్ సెంటర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే సెగ్రిగేషన్ సెంటర్‌లోజరుగుతున్న పనిని, వైకుంఠ దామాలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏఈ శివకృష్ణ, కాంట్రాక్టర్ సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీటీ రోడ్ల మంజూరుకు కృషి చేయాలని ఐటీ శాఖ మంత్రికి వినతి



**కల్వకుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలో పలు బీటీ రోడ్లు మంజూరు చేసి అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు వినతి పత్రం అందించారు. వెల్దండ నుంచి తిమ్మినోనిపల్లి, భైరాపూర్ నుంచి అజిలాపూర్, తలకొండపల్లి మండలంలోని తలకొండపల్లి నుంచి వీరన్నపల్లి గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. స్పందించి మంత్రి కేటీఆర్ వెంటనే సంబంధిత శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో మాట్లాడి పనుల మంజూరుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి 3 బీటీ రోడ్లతో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న బీటీ రోడ్లను పునరద్ధరించాలని కోరారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఆల



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి

**కొత్తకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణానికి చెందిన లెక్చరర్ ఆకుల కురుమూర్తి సెప్టెంబర్ 6న కొత్తకోట నివేదిత డిగ్రీ కళాశాలలో పని ముగించుకొని వస్తుండగా మదనాపురం ఊకచెట్టు వాగు బ్రిడ్జి దగ్గర వరద ప్రవాహంలో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మరణించాడు. బాదిత కుటుంబానికి అండగా ఉంటామని గతంలో తెలిపిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబానికి ఆమె భార్య ఆకుల రాణి కి స్వయంగా తన సొంత డబ్బులు రూ.2లక్షల ఆర్థికసాయం అందజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బోయ నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఎముక రవి, మహేష్, ఐక్యత ఫౌండేషన్ షభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్, షఫీ, శేఖర్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేదే వైజ్ఞానిక ప్రదర్శన

**● జడ్పీ చైర్మన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహాం**

**అయిజ, డిసెంబరు 1 ప్రభాతవార్త:** విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడేది వైజ్ఞానిక ప్రదర్శనని ఎమ్మెల్యే అబ్రహాం, జడ్పీ ఛైర్మన్ సరిత పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక గణిత, పర్యావరణ ప్రదర్శన పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50వ రాష్ట్రీయ బాల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన అయిజ పట్టణంలో నిర్వహిచండం ఈ ప్రాంత విద్యార్థులకే కాకుండా జిల్లా వ్యాప్తంగా పాల్గొనే విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఇటువంటి ప్రదర్శనలో ప్రతిఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకుని వారి



వైజ్ఞానిక సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

నైపుణ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగేందుకు విద్యార్థినీ, విద్యార్థులు కృషి చేసి మన జిల్లాకే పేరు తేవాలని కొనియాడారు. అంతకు ముందు వారిని విద్యార్థులు వారి వారి ప్రదర్శనలతో వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించారు. అలాగే సైన్స్ ఫెయిర్ ప్రదర్శ నకు అన్ని ఏర్పాట్లు చేసేందుకు కృషి చేసిన మున్సిపల్ ఛైర్మన్ చిన్నదేవన్నకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓమహ్మద్‌సి రాజుద్దిన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ సువర్ణమ్మ, సింగిల్ విండో అధ్య క్షుడు పోతుల మధుసూదన్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎక్లాస్‌పురం నరసింహారెడ్డి, టిఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఆయా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత



# లే అవుట్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**● వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** లే అవుట్‌ల నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణ పరిధిలోని లే అవుట్లను ఆయన పరిశీలించారు. లేఅవుట్ల అనుమతుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. లే అవుట్‌ల ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన తెలిపారు. అక్రమ లే అవుట్లపై చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లే అవుట్ కమిటీ సభ్యులు ఆర్ అండ్ బి ఈఈ దేశ్య నాయక్, ఇరిగేషన్ ఈఈ, విద్యుత్ శాఖఈఈ, తహసిల్దార్ రాజేందర్‌గౌడ్, మున్సిపల్‌కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, టీపీఎస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణకు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు హరి జనవాడ పరిధిలోని జడ్పీ హైస్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల స్థలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్నగరుడపుష్కరిణీ బావి పునరుద్ధరించాలని ఆయన సూచించారు. ఎన్జీఓ, గ్రీన్ టీమ్ సహ కారంతో వెంటనే అందుబాటులోకి తేవాలని మున్సిపల్ కమిషనర్ ను, సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ డిగ్రీకళాశాలప్రిన్సిపల్, డీఈ, ఏఈ పాల్గొన్నారు.



లే అవుట్ ప్లాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

# దేవకరద్ర నియోకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే సాధ్యం

**● గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని చేసి చూపించిన ఘనత ఆయనదే**

**● ఆల సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

**మదనాపురం, డిసెంబర్1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముందు చూపుతోనే దేవరకద్ర నియోజకవర్గం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని గత ప్రభుత్వాలు, పాలకులు చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఆయన చేసి ప్రజల కళలను సహకారం చేశారని వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కురుమూర్తి దేవస్థాన కమిటీ మాజీ చైర్మెన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో గ్రామాలు, ప్రజలు అభివృద్ధి చెందుతున్నందుకే ఆకర్షితుడై టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వనపర్తి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు, కురుమూర్తి దేవస్థాన కమిటీ మాజీ చైర్మెన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి ముఖ్య అతిథిగా వచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ అరుణ రమేష్‌తో పాటు యువకులు పెద్ద ఎత్తున పార్టీ కండువా కప్పుకొని తీర్థం పుచుకున్నారు. అదేవిధంగా దుప్పల్లి సర్పంచ్ శివశంకర్ ఆధ్వ ర్యంలో 60మంది యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. అభి వృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి టీఆర్ఎస్‌లోకి వచ్చే వారిని సాదరణంగా ఆహ్వానించి కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, మార్కెట్ చైర్మెన్ శ్రావణ్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్ల యాదగిరి, రైతు బంధు జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మనోహర్, రాయుడు, మాసన్న, మనివర్ధన్, లక్ష్మీ నారాయణ, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి

## ఎయిడ్స్‌వ్యాధిపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ

**లింగాల, డిసెంబరు 1 ప్రభాతవార్త:** ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యవంతులు చేసి తద్వారా ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని అంబట్‌పల్లి వైద్యాధికారి శ్రీనివాస్‌గుప్త అన్నారు. గురువారం మండల పరిధలోని అంబట్‌పల్లి గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులచే పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాసుప్త మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్ ఒకటో తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు ఉన్న పౌరులందరు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని ఇందుకుగాను చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తతతో పాటు ముందస్తు చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎయిడ్స్ వ్యాధి వల్ల చాలా మరణాలు జరిగాయని ఎయిడ్స్ వ్యాధికి మందులేదు కానీ నియంత్రించే మార్గాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విచ్చలవిడి శృంగారం వల్ల ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుందని వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాంచందర్, మల్లయ్య, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారి శ్రీనివాసగుప్త

## కేఎల్ఐ, డీఎల్ఐ కాల్వలపై అధికారులతో సమీక్ష

**కల్వకుర్తి, డిసెంబర్1, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలో చేపడుతున్న కేఎల్ఐ, డీఎల్ఐ కాల్వల పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సూచించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేఎల్ఐ, డీఎల్ఐ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాల్వ పనులు నిలిచిపోయిన చోట కాల్వ పనులు ఎందుకు నిలిచాయో వాటి వివరాలు సేకరించి అక్కడ ఉన్న ఇబ్బందులను తొలగించి కాల్వ పనులు ముందుకు సాగేలా చూడాలన్నారు. కాల్వ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకుసాగునీరు అందించి కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఈ హమీద్ ఖాన్, ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఈఈ శ్రీకాంత్, డీఈలు, ఏఈలు మధుఖాన్, సంస్థ జీఎం కిశోర్ తదితరులు ఉన్నారు.



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

**-ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సమస్యలను విస్మరించాయని, మహిళా సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తుందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని సహకార సంఘం ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై రోజు రోజుకు ఆగహత్యాలు పెరుగుతున్నాయని, కానీ ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లల నుంచి ముసలి వాళ్ల వరకు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రక్షణ కోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిర్మల, గత, శ్రీలక్ష్మి, సునిత, ఝాన్సీ, ఈశ్వరమ్మ, చిన్నమ్మ, ఆయా మండలాల సభ్యులు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

## బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి

**పెబ్బేరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** బైకు ప్రమాదంలో మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మహేష్(23)అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ రామస్వామి తెలిపారు. పెబ్బేరు పట్టణంలో నాగార్జున సిమెంట్ షాప్‌లో పనిచేసే మహేష్ అదే షాప్‌లో కూలీపని చేసే శివకుమార్ బుధవారం రాత్రి అతని సొంత గ్రామం బూడిదపాడులో వదిలిపెట్టడానికి మహేష్ తన సొంత మోటార్ సైకిల్‌పై వెళ్లి బూడిదపాడులో వదిలిపెట్టి తిరిగి పెబ్బేరు వస్తుండగా రాత్రి 10గంటల సమయంలో తన మోటార్ సైకిల్ అజాగ్రత్తగా నడపడం వల్ల రోడ్డు పక్కల ఉన్న రేడియాం సైన్‌బోర్డుకు ఢీ కొట్టి చెట్లకు తీసిన గుంతలో పడినట్లు ఎస్సై తెలిపారు. తలకు బలమైన రక్తగాయమై అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. అతని అన్న రమేష్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ రామస్వామి తెలిపారు.



మృతి చెందిన మహేష్

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాజా మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి



**పెబ్బేరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ చౌరస్తాలో బుధవారం రాత్రి ప్రమాదంలో మరణించిన తుఫాన్ డ్రైవర్ కాజా మృతదేహాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రిలో గురువారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ స్థితిగతుల గురించి మంత్రికి టీఆర్ఎస్ గౌని బుచ్చారెడ్డి వివరించారు. తెరాస పార్టీ సభ్యత్వ భీమా రూ.2లక్షలు, ప్రభుత్వం నుండి అర్హులకు వచ్చే డబుల్ బెడ్ రూం ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు మంత్రి భరోసా ఇచ్చారు. ఆయన వెంట బుచ్చారెడ్డితో పాటు ఓఎస్‌డీ పూర్ణ చంద్రారెడ్డి, పురుషోత్తంరెడ్డి, పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, కోఆప్షన్ ఎండి ముస్తాక్, శ్రీకాంత్, నాగరాజు గౌడ్, అక్రమ్, జాకీర్, ఉస్మాన్, తదితరులు ఉఉన్నారు.

## ఘనంగా పోలీసు కిష్టయ్య వర్ధంతి

**వనపర్తి టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరవీరుడు పోలీసు కిష్టయ్య 13వ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కృష్ణయ్య అని తన వ్యక్తిగత జీవితం బాగున్నప్పటికీ పోలీసు ఉద్యోగం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని భరించలేక ఆంధ్ర పెద్ద చూడలేక ఇక తెలంగాణ రాదేమో అని తన త్యాగం వలన అన్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రానున్న యువత జీవితాలు మెరుగుపడతాయని భావించి మలిదశ ఉద్యమంలో మొట్టమొదటి ప్రాణాలర్పించి ఉద్యమానికి ఊపిరి పోసిన వ్యక్తి అని ఆయన సేవలు మరువలేనివని పోలీసు కిష్టయ్య విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కంచరవి, మత్స్యకార సంఘం నేతలు చిన్న రాములు, పుట్ట బాలరాజు, నందిమల్ల అశోక్, నందిమల్ల చంద్రమౌళి, శ్రీనాథ్, పెద్దిరాజు యాదగిరి చాపల సురేష్, పుట్ట బాలరాజు, ఉత్తరయ్య, ఎర్ర మన్యం, పిట్టశ్రీను, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



పోలీసు కిష్టయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం